ప్రజాశక్తి
గురువారం 9 మార్చి 2023
5
విజయనగరం



ఉద్యోగులు, ఉపాధ్యాయ సమస్యలపై

నేడు, రేపు వామపక్షాల నిరసనలు

ప్రజాశక్తి-విజయనగరం

ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై ఈనెల 9, 10 తేదీల్లో అన్ని మండల కేంద్రాల్లో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యాన నిరసనలు తెలపనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులపై ప్రభుత్వ వేధింపులు మానుకోవాలని, సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించాలని, సకాలంలో జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ ఆందోళనలు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విధానాలు ఉద్యోగులను ఊపిరి ఆడకుండా చేస్తున్నాయని, రోజు రోజుకూ నిర్బంధాలు పెరుగుతున్నాయని, వారిపై ముప్పేట దాడి చేయడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులకు మద్దతుగా ఈ ఆందోళనలు చేస్తున్నట్లు తెలిపారు.



గిరిజన యూనివర్సిటీకి స్థల పరిశీలన చేస్తున్న కేంద్ర బృందం(ఫైల్)

రాష్ట్ర విభజన సందర్భంగా జిల్లాకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఒక్కటంటే ఒక్క హామీ కూడా నెరవేరలేదు. పైగా కేంద్ర వైఖరి వల్ల ఉన్న కొద్దిపాటి ఉద్యోగాలు, ఉపాధి మార్గాలు కోల్పోవాల్సివచ్చింది. జిల్లా అభివృద్ధి మూడు అడుగులు ముందుకు ఆరడుగులు వెనక్కి అన్న చందంగా మారింది. దీనిపై రాష్ట్రంలో నేడు అధికారం చలాయిస్తున్న వైసిపి ప్రభుత్వంగానీ, ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న టిడిపిగానీ ప్రశ్నించడం లేదు. అంతకు ముందు అధికారంలోవున్నప్పుడు కూడా టిడిపి కేంద్రంపై ఒత్తిడిచేయలేదు. దీంతో, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల అభివృద్ధి మరింత ప్రశ్నార్థకంగా మారింది. శాసన మండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రం బిజెపి ఇచ్చిన హామీలపై నిరంతరం ప్రశ్నిస్తునే ఉన్నారు. కేంద్రంపై ఒత్తిడి చేయాలంటూ శాసన మండలిలో ఎంతముత్తుకుంటున్నా అధికార, ప్రతిక్ష పార్టీ సభ్యుల్లో చలనం రావడం లేదు.

నెరవేరని విభజన హామీలు

- బిజెపిని ప్రశ్నించని వైసిపి, టిడిపి
- శాసనమండలిలో నిలదీసిన పిడిఎఫ్ ఎమ్మెల్సీలు
- ఎన్నికల వేళ సర్వత్రా చర్చ

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

రాష్ట్ర విభజన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు విజయనగరం ఉమ్మడి జిల్లాలో పారిశ్రామిక నగరాన్ని నిర్మిస్తామని, ఫుడ్‌పార్కులు, ఎలక్ట్రానిక్ అండ్ హార్డ్‌వేర్ పార్కు ఏర్పాటు చేస్తామని, గిరిజన యూనివర్సిటీని నిర్మిస్తామని, విజయనగరాన్ని స్మార్ట్ సిటీగా తయారు చేయారు చేస్తామని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం హామీలు గుప్పించింది. అటు పూసపాటిరేగ తీరంలో పోర్టు, భోగాపురంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మిస్తామని కూడా చెప్పింది. విద్యల నగరమైన విజయనగరంలో సంగీత, లలిత కళల అకాడమీ ఏర్పాటుకు హామీ ఇచ్చింది. దీంతోపాటు వెనుకబడిన జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామని నమ్మబలికింది. ఏడాదిలో తోటపల్లి సాగునీటి ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పింది. ఇవేవీ ఆచరణలో నెరవేరలేదు. వైసిపి అధికారంలోకి వచ్చాక కూడా వీటన్నింటినీ పక్కనబెట్టింది.

ముఖ్యంగా విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలు పూర్తిగా వ్యవసాయ ఆధారితంగా మనుగడ సాగిస్తున్నాయి. వర్షాలకు కొదవలేదు. కానీ, సాగునీటి వనరులను అభివృద్ధి చేయకపోవడం వల్ల నీరంతా వృథాగా పోతోంది. దీంతో, మన జిల్లాకు వ్యవసాయ రంగం ద్వారా కేవలం 41.2శాతం మాత్రమే వస్తోంది. ఈ వెనుకబాటును అధిగమించేందుకు కేంద్రం సాయం చేయకపోవడంతో తోటపల్లి సాగునీటి ప్రాజెక్టు పనులు పడకేసింది. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత ఏటా కేటాయింపులు తప్ప ఒక్క రూపాయి కూడా విడుదల చేయకపోవడంతో తోటపల్లి ప్రాజెక్టు లక్ష్యం నీరుగారుతోంది. 16ఏళ్లు కావస్తున్నా రామతీర్థసాగర్ పనులు ముందుకు సాగడం లేదు. అటు ఫుడ్ పార్కుల హామీ నెరవేరలేదు. అటు పారిశ్రామిక, సేవా రంగాల్లోనూ వెనుకబాటు ఉంది. జిల్లాకు వస్తున్న ఆదాయంలో పారిశ్రామిక రంగం ద్వారా పారిశ్రామిక రంగంలో అభివృద్ధి 15.9శాతంగా ఉంది. ఈ నేపథ్యంలో జిల్లాలో పారిశ్రామిక నగరాన్ని ఏర్పాటు చేస్తామని, ఎలక్ట్రానిక్ అండ్ హార్డ్‌వేర్ పార్కు హామీ ఇచ్చినప్పటికీ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. పైగా కేంద్ర ప్రభుత్వ వైఖరి వల్ల జిల్లాలో జ్యూట్, చక్కెర మిల్లులన్నీ మూతపడ్డాయి. ఫెర్రో ఎల్లాయీస్ పరిశ్రమలు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాయి. దీంతో, బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ఉమ్మడి విజయనగరం జిల్లాల్లో సుమారు 30వేల మంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. మరోవైపు విజయనగరం జిల్లా కేంద్రంలోని విటి అగ్రహారం, బొబ్బిలి గ్రోత్ సెంటర్, సారిపల్లి, కంటకాపల్లి పారిశ్రామిక వాడల్లో అనేక పరిశ్రమలు కనుమరుగయ్యాయి. మరికొన్ని ప్లాట్లలో అసలు పరిశ్రమలే ఏర్పాటు చేయలేదు. ఇలా విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలు పారిశ్రామిక రంగంలో రాష్ట్రంలోనే వెనుకబడ్డాయనడంలో సందేహం లేదు. గిరిజన వర్సిటీ అడ్మిషన్లు ప్రారంభించి మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ శాశ్వత ప్రతిపాదికన భవన సముదాయం నిర్మాణానికి చర్యలు తీసుకోలేదు. స్థల గుర్తింపు, సేకరణ పేరుతో కేంద్ర ప్రభుత్వం కాలక్షేపం చేస్తోంది. దీంతో, తరగతులు, ప్రయోగాలు పరాయి పంచన సాగుతున్నాయి. జిల్లాలో పోర్టు నిర్మాణం విషయమై కనీస ప్రస్తావన లేదు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు పేరిట సుమారు 2వేల ఎకరాలు సేకరించి ఏళ్లు గడుస్తున్నప్పటికీ నిర్మాణం చేపట్టలేదు.

ప్రజల గొంతునై పోరాడుతా



రాష్ట్ర విభజన హామీలు నెరవేర్చకపోవడం వల్ల విజయనగరం జిల్లాకు చాలా అన్యాయం జరిగింది. కేంద్రం ఎంతో మోసం చేసినప్పటికీ రాష్ట్రంలోని వైసిపి, టిడిపిలు ప్రశ్నించడం లేదు. తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే పిడిఎఫ్ తరపున మరింతగా మండలిలోనూ, బయట చర్చపెడతాను. ప్రజలే తగిన గుణపాఠం చెప్పేవిధంగా ప్రయత్నిస్తాను.

– డాక్టర్ కోరెడ్ల రమాప్రభ, ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ పిడిఎఫ్ అభ్యర్థి

మహిళా సాధికారతకు ఉద్యమిద్దాం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం ఐద్వా, సిఐటియు, శ్రామిక మహిళా, ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కమిటీ, జెవివి సమతా ఆధ్వర్యంలో కోట నుండి మూడు లాంతర్లు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మట్లాడుతూ మహిళా సాధకారతకు మరో ఉద్యమం చేపట్టాలని, అందుకు భవిష్యత్ లో పోరాటాలు నిర్వహించాలని. ఐద్వా జిల్లా కార్యదర్శి పి. రమణమ్మ పిలుపు నిచ్చారు. మహిళలపై హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా అన్ని సంఘాలు ఐక్యంగా పోరాడాలన్నారు. శ్రామిక మహిళా నాయకులు బి.సుధారాణి మాట్లాడుతూ శ్రామిక మహిళలకు కనీస వేతనం, పని భద్రత, కల్పించాలని అన్నారు. మహిళల్లో మూఢ నమ్మకాలు, మూఢ విశ్వాసాలు పాలద్రోలేందుకు , మహిళలపై జరిగే దాడులు, దుర్మార్గాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని జెవివి సమతా జిల్లా కన్వీనర్ జి.నిర్మల పిలుపు నిచ్చారు. విద్యార్థినులకు అవగాహన కల్పించి, విద్యా సంస్థలు లో ఆత్మ హత్యలు ఆపేందుకు కృషి చేస్తామని. ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ సౌమ్య అన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు, వి.లక్ష్మి. జి. పుణ్యవతి, బి. కుమారి, ఎస్ఎఫ్ఐ గర్ల్స్ నాయకుల భువన తది తరులు పాల్గొన్నారు .

మహిళా సాధికారతతోనే అభివృద్ధి

మహిళా సాధికారిత ద్వారానే రాష్ట్రాభివృద్ధి అని జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి క్యాంప్ కార్యాలయంలో వైసిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా పక్షపాతి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని, అందుకే పథకాలన్నీ మహిళల పేరు మీదే ఇస్తున్నారని అన్నారు. నామినేటెడ్ పదవుల్లో 50శాతం మహిళలకు ఇచ్చే విధంగా చట్టాన్ని రూపొందించారని పేర్కొన్నారు. రూ. 55,015.20 కోట్లతో మహిళల కోసం ప్రత్యేకంగా జెండర్ బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు. కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, వైసిపి జిల్లా మహిళా అధ్యక్షులు కస్తూరి, డిప్యూటీ మేయర్ ఈసరపు రేవతి, కోలగట్ల శ్రావణి, జిల్లాలో గల మహిళ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ ర్యాలీలో నాయకుల పిలుపు



విజయనగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళా సంఘాల నాయకులు, మహిళలు

సమానత్వం కోసం ఉద్యమిద్దాం...

బొబ్బిలి : మహిళా సమానత్వం కోసం ఉద్యమిద్దామని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక పెన్షనర్ల భవనంలో మహిళా టీచర్ల సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో అన్ని స్థాయిల్లో మహిళలు సాధికారత సాధించిన నాడే దేశ అభివృద్ధి ఉంటుందని అన్నారు. సాంకేతిక యుగంలో ఉన్నప్పటికీ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అవమానాలు, దాడులు, హింసపెరుగుతుందని, ఇది దేశానికే సిగ్గు చేటని అన్నారు. విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి పేదలకు చదువును దూరం చేసే సంస్కరణలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు వి.ప్రసన్నకుమార్, కేశవరావు, జ్యోతి, కస్తూరి, పుష్పలత, గీతారాణి, భవానీ,ఉదయ్, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.



బొబ్బిలి : సదస్సులో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి

క్షుద్రపూజల పేరిట మహిళలకు వల

ప్రజాశక్తి-బొబ్బిలి

క్షుద్రపూజలు చేసి ఆరోగ్యాన్ని మెరుగు చేస్తానని మాయమాటలు చెప్పి పలువురు మహిళలను వలలో వేసుకున్న బొబ్బిలి పట్టణానికి చెందిన ఒక కేటుగాడు కటకటాలు పాలయ్యాడు. బుధవారం బాధిత యువతి విలేకర్ల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించింది. ఆమె తెలిపిన వివరాలు ప్రకారం.

బొబ్బిలి పట్టణం ఆకులరెల్లివీధికి చెందిన ఆకుల సునీల్ గ్రోత్ సెంటర్లో ప్రైవేట్ పరిశ్రమలో సెక్యూరిటీ గార్డుగా పని చేసేవాడు. సునీల్ ప్రవర్తన బాగోకపోవడంతో యాజమాన్యం తొలగించింది. దీంతో తాను క్షుద్ర పూజలు చేస్తానని, ఆరోగ్యం బాగోలేని వారికి క్షుద్రపూజలు చేసి బాగు చేస్తానని చెప్పి తెలిసిన వారికి, బంధువుల్లోనూ ప్రచారం చేశాడు. అనారోగ్యంతో బాధపడుతున్న కొంతమంది మహిళలు నమ్మి సునీల్ ను ఆశ్రయించేవారు. ఇదే అదనుగా భావించిన సునీల్ మాయమాటలు చెప్పి క్షుద్రపూజలు పేరుతో మత్తు మందు ఇచ్చి లొంగదీసుకునే వాడని ఆరోపణలు వస్తున్నాయి. తెర్లాం మండలం తమ్మయ్యవలసకు చెందిన ఒక యువతికి ఎప్పటికప్పుడు ఆరోగ్యం బాగోకపోవడంతో బొబ్బిలి మండలానికి చెందిన ఒక ఫాస్టర్ సమాచారంతో మూడేళ్ళ క్రితం బాధిత యువతి క్షుద్రపూజల కోసం ఆకుల సునీల్ ను ఆశ్రయించింది. క్షుద్ర పూజలతో జబ్బును నయం చేసి ఆరోగ్యవంతంగా తయారు చేస్తానని చెప్పి యువతిని నమ్మించి ఒక గదిలో ఉంచి మత్తు మందు ఇచ్చి శారీరకంగా అనుభవించే వాడు. రెండేళ్ల క్రితం పెళ్లి చేసుకోవాలని గట్టిగా అడిగితే పెళ్లి చేసుకున్నాడు. కొద్దిరోజులు ఇందిరమ్మ కాలనీలో ఉంచి తర్వాత హైదరాబాద్ వెళ్లి తిరిగి రాలేదు. ఆమెపై సునీల్ తల్లిదండ్రులు దాడి చేయడంతో పాటు సునీల్ మోసం చేయడంతో మూడు వారాలు క్రితం యువతి బొబ్బిలి పోలీసులకు పిర్యాదు చేసింది. ఈనేపథ్యంలో పోలీసులు అతడిని అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా కోర్టు మూడు వారాలు రిమాండ్ విధించింది. తనలా చాలా మంది మహిళలు మోస పోయారని ఆ యువతి వాపోయింది.

కటకటాల్లోకి నిందితుడు



నిందితుడు సునీల్

కోడి రక్తం తాగుతూ..

క్షుద్ర పూజలు పేరుతో సునీల్ యువతుల తల్లిదండ్రులను నమ్మించేందుకు నాటు కోళ్లను చంపి రక్తాన్ని తాగడంతో పాటు రక్తాన్ని ఇంటిలో జల్లి పూజలు చేసి నమ్మించేవాడని బాధితురాలు తెలిపింది. పూజలు చేసే సమయంలో ఇంటిలో ఎవరు ఉండకూడదని చెప్పి తలుపులు వేసి అమ్మాయిలపై అఘాయిత్యాలకు పాల్పడే వాడని చుట్టుపక్కల వారు చెబుతున్నారు. అమ్మాయిలను మోసం చేస్తున్న సునీల్ ను కఠినంగా శిక్షించాలని బాధిత యువతి డిమాండ్ చేసింది.

పోలింగ్ రోజు ఓటర్లకు ప్రత్యేక సెలవు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయనగరం

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఈనెల 13న జరుగనున్న దృష్ట్యా ఆరోజు ఓటు హక్కు వినియోగించు కునేందుకు వీలుగా గ్రాడ్యుయేట్ ఓటర్లయిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక క్యాజువల్ లీవ్‌ను ఎన్నికల సంఘం మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి తెలిపారు. పట్టభద్రుల నియోజకవర్గం లో ఓటు హక్కు వున్న ప్రభుత్వ ఉద్యోగులకే ఇది వర్తిస్తుందని పేర్కొన్నారు. శాసనమండలి ఎన్నికల పోలింగ్ సందర్భంగా ప్రైవేటు, వాణిజ్య, పారిశ్రామిక సంస్థల్లో ఉద్యోగులైన ఓటర్లకు ఆరోజు సెలవు ప్రకటిం చేందుకు నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం ప్రకారం ఎలాంటి అవకాశం లేదని, అందువల్ల ఆయా ప్రయివేటు, వర్తక, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు తమ ఉద్యోగులు ఓటు వేసేందుకు వీలుగా ప్రత్యేక అనుమతి ఇవ్వాలని సూచించారు. పోలింగ్ రోజున వారు ఓటు వేసిన అనంతరం కొంత ఆలస్యంగా విధుల్లోకి వచ్చేందుకు అనుమతించడం వంటి వెసులుబాట్లు కల్పించాలన్నారు.



పాగిరి శ్యామల (ప్రథమ), బి.జయేంద్ర నాయుడు (ద్వితీయ) , కొమ్మొజు లావణ్య (తృతీయ)

ప్రజ్ఞా వికాస పరీక్షల విజేతలు వీరే..

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యాన పదో తరగతి విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రజ్ఞా వికాస పరీక్షల విజేతలను ఆ సంఘం నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పూడి రామ్మోహన్, జెఎవిఆర్‌కె ఈశ్వరరావు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష భయాన్ని పోగొట్టడానికి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పదో తరగతి మోడల్ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 12వేల మంది హాజరయ్యారని తెలిపారు. వీరిలో మొదటి స్థానంలో 96 మార్కులతో పొగిరి శ్యామల (సన్ స్కూల్, రాజాం), 95 మార్కులతో బి.జయేంద్ర నాయుడు (సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విజయనగరం), మూడో స్థానంలో 94 మార్కులతో ఉమ్మడిగా కొమ్మొజు లావణ్య (ప్రగతి ఇంగ్లీష్ మీడియం స్కూల్, గంట్యాడ), ఎస్.దిలీప్ కుమార్ (ఎపి మోడల్ స్కూల్,సతివాడ) మొదటి మూడు స్థానాల్లో విజేతలుగా నిలిచారని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 19న విజయ నగరంలో ప్రతిభా పురస్కారం అందజేస్తామని తెలిపారు.

మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని తెలిపారు. పరీక్ష ఫలితాలను విద్యార్థులు గురజాడ విజ్ఞాన కేంద్రం- విజయనగరం వెబ్‌సైట్‌లో తమ హాల్ టికెట్ నెంబర్ ఎంటర్ చేసి తెలుసుకోవాలని తెలిపారు. పరీక్షను విజయవంతం చేసిన విద్యార్థులకు, పాఠశాల యాజమాన్యాలకు, టీచర్లకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో జరిగే ఇటువంటి విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలకు విద్యార్థులు, ప్రజానీకం సహకరించాలని కోరారు.

ఓటు అడిగే హక్కు వైసిపికి లేదు

ప్రజాశక్తి- బొబ్బిలి

పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగ యువతను ఓటు అడిగే హక్కు వైసిపికి లేదని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పి.శంకరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ అన్నారు. సిఐటియు కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వస్తే ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీ పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమలు చేయకుండా యువతను మోసం చేసిందన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సిపిఎస్ రద్దు చేస్తామని, పిఆర్‌సి అమలు చేస్తామని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమలు చేయలేదన్నారు. ఎన్నికల్లో వాలంటీర్లను వినియగించి మద్యం, డబ్బులు పంపేంచేందుకు వైసిపి ప్రయత్నిస్తుం దన్నారు. ఎన్నికల్లో అడ్డగోలుగా గెలిచేందుకు బోగస్ ఓట్లను చేర్చారన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల రమాప్రభను గెలిపించాలని కోరారు. సమావేశంలో విద్యార్థి, కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

మహిళల హక్కులూ మానవ హక్కులే

డిబిఎస్‌యు నాయకులు చిట్టిబాబు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

మహిళల హక్కులూ మానవ హక్కులేనని డిబిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బుధవారం బాలాజీ జంక్షన్ వద్ద గల అంబేద్కర్ భవన్‌లో 'మహిళల హక్కులూ మానవ హక్కులే' అనే అంశంపై సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న పి చిట్టిబాబు మాట్లాడుతూ మహిళలకు జీవించే, రక్షణ పొందే హక్కు ఉందని తెలిపారు. భారత రాజ్యాంగం మహిళా సమానత్వం కోసం చెబుతున్న నేటికీ సమానత్వం సాధించలేకపోవడం విచారకరమని అన్నారు. ఆర్థిక సమానత్వం కోసం బడ్జెట్లో జెండర్ బడ్జెట్ ప్రవేశపెట్టాలని అన్నారు. గౌరవ అతిథి వన్ స్టాప్ సెంటర్ జిల్లా అధికారి వి.విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలకు ఎల్లప్పుడూ సఖి సెంటర్ అందుబాటులో ఉంటుందని, మహిళలకు భద్రత సంక్షేమం రక్షణ కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు మహిళలకు ఏ రకమైన సమస్య వచ్చినా జిల్లా కేంద్రంలో గల సఖి కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు. లైంగిక వేధింపుల నిరోధ కమిటీ సభ్యులు పివి వరలక్ష్మి మాట్లాడుతూ మహిళలకు పని ప్రదేశంలో లైంగిక వేధింపులు లైంగిక దాడులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా కోర్టు ఉద్యోగుల కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ ఎం.సూర్యచంద్ర, ప్రజ్వల సంస్థ ప్రతినిధి చెవ్వేటి పద్మ, గృహ కార్మికుల యూనియన్ రాష్ట్ర నాయకురాలు కొత్తపల్లి స్వప్న టి.చాందిని తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సూర్యకుమారి

సూక్ష్మ పరిశీలకులది కీలక పాత్ర

ప్రజాశక్తి-విజయనగరం


ఎన్ని కల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకులది కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి అన్నారు. ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, నిర్ధేశిత విధులను అప్రమత్తంగా నిర్వహించా లని సూచించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి స్థానం ఎన్నికల ప్రక్రియ కోసం నియమించిన సూక్ష్మ పరిశీలకులకు, కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ సూర్యకుమారి మాట్లాడుతూ, నిబంధనలను మరోసారి వివరించారు. పాటించాల్సిన నిబంధనలపై వారిని ప్రశ్నించారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. సూక్ష్మ పరిశీలకులు ఇతర సిబ్బంది కంటే గంట ముందుగానే, పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ పూర్తిగా ముగిసేవరకు ఉండాలని, సిబ్బందితో పాటే తిరిగి రావాలని స్పష్టం చేశారు. ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్న సంతకవిటి, దత్తిరాజేరు, వేపాడ తదితర పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించేవారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మలత, ఇతర రెవెన్యూ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధికి కృషి

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభ

ప్రజాశక్తి-అనకాపల్లి

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపిస్తే ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధితో పాటు సిపిఎస్ రద్దు, ఉద్యోగులకు ఇచ్చిన హామీల పరిష్కారం, ప్రభుత్వ సంస్థల పరిరక్షణ, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, జిఒ నెంబరు 3 పునరుద్ధరణ వంటి పలు అంశాలపై శాసనమండలిలో ప్రస్తావిస్తానని పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభ చెప్పారు. స్థానిక దొడ్డి రామినాయుడు కార్మిక, కర్షక భవనంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర విభజన చట్టం హామీ ప్రకారం వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధి నిధులు ఉత్తరాంధ్ర జిల్లాలకు రాబెట్టేందుకు శక్తివంచనలేకుండా కృషిచేస్తానన్నారు. 250కిపైగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు, ప్రజా సంఘాలు బలపర్చిన అభ్యర్థిగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానన్నారు. రూ.3.50 లక్షల కోట్ల విలువైన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను రూ.30వేల కోట్లకు విక్రయించే ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకోవడానికి కృషి చేస్తానని చెప్పారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు పోరాడతానన్నారు. ఉద్యోగులు, కార్మికులు, నిరుద్యోగుల సమస్యల కోసం పనిచేసే వేదిక పిడిఎఫ్ అని తెలిపారు. పిడిఎఫ్ తరపున పోటీచేస్తున్న తనను గెలిపిస్తే ఆయా తరగతుల సమస్యలపై పనిచేస్తానన్నారు. స్కీం వర్కర్ల సమస్యలపై కూడా శాసనమండలిలో ప్రస్తావించి వాటిని బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తానన్నారు. ఉత్తరాంధ్రలో మూతపడ్డ సహకార చక్కెర కర్మాగారాల పునరుద్ధరణకు ప్రభుత్వంపై ఒత్తిడితెస్తానని చెప్పారు. ఈ సమావేశంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.వరలక్ష్మి, ఎల్ఐసి ఉద్యోగుల యూనియన్ నాయకులు మళ్ల చంద్రశేఖరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు రుత్తల శంకరరావు, గొర్రెలు, మేకల పెంపకం దార్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంటా శ్రీరామ్, రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు బి.ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు.



షిప్‌యార్డ్ గేటు వద్ద ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి రమాప్రభ

షిప్‌యార్డు ఉద్యోగ, కార్మికుల హక్కుల పరిక్షణకు కృషి

ములగాడ : హిందుస్థాన్ షిప్‌యార్డ్ సంస్థలోని ఉద్యోగ, కార్మికుల హక్కులు సాధనకు నిబద్ధతతో కృషి చేస్తానని రమాప్రభ హామీఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా షిప్‌యార్డు గేటు వద్ద ఉద్యోగులు, కార్మికులను కలిసి మాట్లాడారు. విశాఖ అభివృద్ధిలో హిందుస్థాన్ షిప్‌యార్డుకు విశేష ప్రాధాన్యత ఉందని, సంస్థ అభివృద్ధికి పాటుపడతా నన్నారు. రాజకీయాలకు అతీతంగా 250 ప్రజాసంఘాలు తనకు మద్దతునిస్తున్నాయని, వారి ఆశలు, ఆకాంక్షలు వమ్ముకాకుండా, అందరి పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తానని భరోసా నిచ్చారు. కార్యక్రమంలో షిప్‌యార్డు గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎంవి.రమణమూర్తి, షిఫ్ యార్డు సిఐటియు అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు రాంజీ, అంబేద్కర్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీ ప్రచార ప్లెక్సీలు కనిపించవా..?

ప్రజాశక్తి - జామి
'రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదువులేదన్న 'చందంగా ఉంది.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు నియమావళి అమలు. అధికార పార్టీకి చెందిన ప్రచార ప్లెక్షీలు, పోస్టర్లు తొలగింపులో అధికారులు ఉదాసీనత అందుకు నిదర్శనం. గత నెల 16 తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చింది. అప్పటి నుంచీ అధికార పార్టీ (వైసిపి)తో పాటు అన్ని రాజకీయ పక్షాల ప్రచార హోర్డింగులు, పోస్టర్లను అధికారులు తొలగించారు. చివరికి సంక్షేమ పథకాల ప్రచార వాహనాలపై ముఖ్య మంత్రి పోటీలకు కూడా ముసుగులు వేశారు. కానీ జామి మండల కేంద్రంలో మాత్రం అధికార పార్టీ నాయకులు ప్రచార హోర్గింగుల జోలికి అధికారులు వెళ్లకపోవడం గమనార్హం. వాస్తవానికి అధికార పార్టీ చెప్పు చేతుల్లో అధికార వర్గాలు ఉంటాయన్నది జగమెరిగిన సత్యం. కానీ ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన తర్వాత రాజకీయాలకు అతీతంగా, ఎన్నికల నియమావళికి లోబడి అధికారులు పనిచేయాలి. అలా పనిచేయని వారిపై ఎన్నికల కమిషన్ చట్ట పరమైన చర్యలకు వెనుకాడదు. ఈ నేపథ్యంలోనే ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రభుత్వ కార్యాలయాలు, గోడలు, వాహనాలపై ప్రజాప్రతినిధుల ప్రచారాలు నిషేదం. బహిరంగ ప్రాంతాల్లో హోర్గింగులు ఉండకూడదు. ఒకవేళ ప్రైవేట్ ప్లేసులో హోర్డింగులు పెట్టుకోవాలంటే అధికారుల అనుమతులు తప్పనిసరి. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి ప్రచారమే అయితే, అనుమతి తీసుకుని వారి ప్రచార ఖర్చులను ఎన్నికల కమిషనకు లెక్క చెప్పాల్సి ఉంటుంది. కానీ అవేవీ పాటించకుండా మండల కేంద్రమైన ప్రధాన రహదారిపై రాజకీయ ప్రచార పోస్టర్లు యధేచ్ఛగానే దర్శనమిస్తున్నాయి. కానీ ఇతర రాజకీయ పక్షాలు (పిడిఎఫ్ అభ్యర్థుల ప్రచార) పోస్టర్లను మాత్రం ఎన్నికల నియమావళి పేరుతో క్షణాల్లో తొలగిస్తున్న పరిస్థితి. ఈ నేపథ్యంలోనే ప్రజలు ఎన్నికల నియమావళి అమలు తీరుపై ఆరోపణలు చేస్తున్నారు. అధికారులు ఎన్నికల కోడ్ ఆమలుపై పారదర్శకంగా వ్యవహరించాలని కోరుతున్నారు. అధికారులు మాత్రం ఎన్నికల నియమావళి అమలు కన్నా, అధికార పార్టీ నాయకుల మన్ననలు కోసమే పని చేస్తున్నారని ప్రతిపక్షాలు, ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఎన్నికల కమిషన్ దృష్టి సారించి కోడ్ ఉల్లంఘన పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


జామి: మండల కేంద్రంలో ఎమ్మెల్సీ రఘురాజు పేరిట ఏర్పాటు చేసిన ప్లెక్సీ

యధేచ్ఛగా ఎన్నికల నియమావళి ఉల్లంఘన



వేపాడ: డిఆర్‌పేటలో సిఎం ఫొటోతో ఉన్న ప్లెక్సీ

ఎన్నికల కోడ్ వర్తించదా..?
వేపాడ : మండలంలోని డిఆర్ పేట గ్రామ సచివాలయం పరిధిలో నూతనంగా నిర్మించిన వెల్నెస్ భవనం వద్ద సిఎం జగన్మోహన్ రెడ్డి ప్లెక్సీని తొలగించకపోవడం ఎన్నికల నిబంధన ఉల్లంఘించడం కాదా! అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్లెక్సీని తొలగించకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

పెదమేడపల్లిలో ఉచిత వైద్య శిబిరం

మెంటాడ : అనిల్ నీరుకొండ హాస్పిటల్ ఆధ్వర్యంలో పెదమేడపల్లి వైస్ సర్పంచ్ పొరుపురెడ్డి అప్పలనాయుడు అధ్యక్షతన బుధవారం పెదమేడపల్లి సచివాలయ ప్రాంగణంలో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 435మందికి తనిఖీలు నిర్వహించగా 82 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసినట్లు డాక్టర్ రాకేష్ చౌదరి తెలిపారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రాకేష్ చౌదరి, డాక్టర్ సాయి సింహ, డాక్టర్ సిందూజ, డాక్టర్ శృతి ఆనంద్, డాక్టర్ రోజా, డాక్టర్ అలేఖ్య సుమీత, పిఆర్ఒ త్రినాథ్ తోపాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవానికి అంగీకరించం



పూసపాటిరేగ : కొప్పెర్ల పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవానికి తాను అంగీకరించనని ఆ గ్రామానికి చెందిన శంకాబత్తుల సత్తిబాబు అన్నారు. కొప్పెర్ల సర్పంచ్ పైడి వెంకట రమణ ప్రమాదవశాత్తు ఇటీవల అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గ్రామంలో సర్పంచ్ పదవికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. గత ఎన్నికల్లో సర్పంచ్ పదవికి పైడి వెంకటరమణతో పాటు ఆకిరి జగదీష్, శంకాబత్తుల సత్తిబాబు పోటీ పడ్డారు. వీరిద్దరిపై పైడి వెంకట రమణ విజయం సాధించి పదవిలో ఉంటుండగానే మృతి చెందాడు. ఆ స్థానంలో ఆయన భార్యని ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు కొంత మంది పెద్దలు నిర్ణయించినట్లు తెలిసింది. గతంలో పోటీ పడే ఆకిరి జగదీష్ ఏకగ్రీవానికి అనుకూలంగా ఉన్నా తాను మాత్రం పోటీలో ఉంటానని సత్తిబాబు చెబుతున్నారు. ఒక్కసారి అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్న నినాదంతోనే ప్రజలు దగ్గరకు వెళతానని నిర్ణయించుకున్నానన్నారు. ఇంత వరకూ పాలనంతా ఆ రెండు కుటుంబాలే చేస్తున్నాయని ఈ సారి ఒక సామాన్యుడుకు అవకాశం ఇవ్వాలని గ్రామస్థులను కోరుతానని చెబుతున్నాడు. త్వరలో నామినేషన్ వేస్తానని సత్తిబాబు తెలిపారు.

పాదయాత్రకు అడ్డంకులు సరికాదు

వేపాడ : నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రకు ప్రభుత్వం అడ్డంకులు సృష్టించడం సరికాదని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నపుడు ఆయన పాదయాత్రకు ఇలాంటి అడ్డంకులు సృష్టిస్తే సజావుగా సాగేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం తీరును మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

ఘనంగా ముత్యాలమ్మ పండగ

వేపాడ : మండలంలోని సోంపురం ముత్యాలమ్మతల్లి తీర్థ మహోత్సం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గుర్రపుఉ పందేలు ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ బుధారం పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, మండల ప్రధాన కార్యదర్శి కొట్టాడ రమణమూర్తి, నాయకులు దాసరి లక్ష్మి, గొర్రెపోటు రాము, గొర్రెపోటు ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నిరసన

డెంకాడ : స్థానిక ఎస్‌బిఐ వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. బిజెపి ప్రభుత్వం చేపడుతున్న ఎల్ఐసి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇతర జాతీయ బ్యాంకుల బలవంతపు పెట్టుబడులపై వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డెంకాడ మండల అధ్యక్షులు టి సూరిబాబు, ఆదినారాయణ, రాము, గురువులు, కృష్ణ, పి. రాము, బాలకృష్ణ, చిలకరాజు తదితరులు పాల్గొన్నారు.

తమ్మినేని,బొత్సలను కలిసిన విక్రమ్

విజయనగరం టౌన్: శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు వైసిపి యూత్ వింగ్ జోనల్ ఇన్ ఛార్జ్ గా నియమితులైన నేపథ్యంలో అవనాపు విక్రమ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాంను ఆయన స్వగృహంలోను, విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. పార్టీ తనపై ఉంచిన బాధ్యతలతో పార్టీని బలోపేతం చేయడం లో యువశక్తిని పార్టీకి వెన్నుదన్నుగా నిలిపేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా విక్రమ్ తెలిపారు.

ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-విజయనగరం
మహిళా దినోత్సవం సందర్భంగా పిజిస్టార్ ఆస్పత్రిలో గర్భిణులకు చిత ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ పి.వెంకట అనూష ఆధ్వర్యాన గర్భిణీలు ఉచితంగా తనిఖీలు చేయడంతోపాటు స్కానింగ్ కూడా చేశారు. అనంతరం మందులు అందజేశారు

మహిళలు ఆర్థికంగా బలపడాలి


ప్రజాశక్తి - కొత్తవలస
ప్రతి ఇంటిలోనూ మహిళలు ఆర్థికంగా బలపడినప్పుడే, ఆ కుటుంబం ఆర్థికంగా బలపడు తుందని శాస్త్రవేత్త డాక్టర్ టిఎస్ఎస్‌కె పాత్రో అన్నారు. నెహ్రూ యువ కేంద్రం సహకారంతో, సభల సంస్థ ఆధ్వర్యంలో వియ్యంపేట గ్రామపంచాయతి, కొట్టానవానిపాలెం గ్రామంలో టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ఆయన బధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శిక్షణా పరికరాలను, కుట్టు మిషన్‌లను, రస్త కుంటబాయి వ్యవసాయ పరిశోధన కేంద్రం నుండి సహకరం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని మహిళలు ఆర్థికంగా స్థిరపడినప్పుడే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయన్నారు. నేటి సమాజంలో పెరుగుతున్న ఖర్చులు దృష్ట్యా కుటుంబంలో భార్యాభర్తలు కూడా సంపాదించాలన్నారు. ఈ నేపథ్యంలో మహిళలు శిక్షణ వైపు మొగ్గు చూపాలన్నారు. సిజెడ్ సిఇఒ రామ్‌గోపాల్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఋణ సదుపాయం కల్పించడానికి బ్యాంక్‌లు సిద్దంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సభల సంస్థ సిఇఒ సరస్వతి, కోటనివానిపాలెం శిక్షణ యువతలు, సబల సిబ్బంది పాల్గొన్నారు.


మహిళలకు కుట్టుమిషన్లు అందిస్తున్న నిర్వాహకులు

పది మందిలో ఒకరికి కిడ్నీ వ్యాధి

ప్రజాశక్తి- విజయనగరం
ప్రస్తుతం ప్రతి పది మందిలో ఒకరు కిడ్నీ వ్యాధితో బాధపడతున్నారని తిరుమల ఆస్పత్రి వైద్యులు డాక్టర్ ఆర్ శివకుమార్ అన్నారు. శుక్రవారం జరగనున్న వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా గురువారం ప్రజాశక్తితో మాట్లాడారు. మూత్రపిండాల ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి. లక్షలాది మంది ప్రజలు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. మూత్రపిండాల వ్యాధికి ప్రధాన ప్రమాద కారకాలు అధిక రక్త పోటు, డయాబెటిస్, స్థూలకాయం, మూత్రపిండాల వ్యాధి యొక్క కుటుంబ చరిత్ర, అంటువ్యాధులు, మాదకద్రవ్యాల వినియోగం. వీటికి దూరంగా ఉండాలి. కిడ్నీల ముఖ్యంగా మనిషి రక్తం నుండి టాక్సిన్స్, వ్యర్థాలను ఫిల్టర్ చేస్తాయి. శరీరంలో ద్రవ స్థాయిలను, రక్తపోటును నియంత్రించే హార్మోన్‌ను విడుదల చేస్తాయి. విటమిన్ డి, ఎర్ర రక్త కణాల నిర్మాణాన్ని నియంత్రించే హార్మోన్‌ను విడుదల చేస్తాయి. కిడ్నీ వ్యాధి ఉన్న వారికి గుండెపోటు, అధిక రక్త పోటు, బలహీనమైన ఎముకలు, గుండె వ్యాధి, కిడ్నీ వైఫల్యం, రక్తహీనత, తక్కువ ఎర్ర రక్త కణాల సంఖ్య వంటి లక్షణాలుంటాయి. పింక్, డార్క్ మూత్రం (మూత్రంలో రక్తం) కష్టమైన, బాధాకరమైన మూత్రవిసర్జన, మూత్ర విసర్జన అవసరం పెరగడం, దాహం పెరగడం, అలసట, బలహీనత, ఉబ్బిన చేతులు, ముఖం, పాదాలు, నురుగు మూత్రం వంటి లక్షణాలుంటే ఉంటనే వైద్యులను సంప్రదించాలి. కాగా క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. బరువును నియంత్రించి సమతుల్య ఆహారం తీసుకోవాలి. దూమపానం వదిలేసి, వార్షిక శారీరక ఆరోగ్య పరీక్ష చేయించుకోవాలని నిర్లక్ష్యం చేయవద్దని ఆయన సూచించారు.

డాక్టర్ ఆర్ శివకుమార్



పోల్లిపల్లి పైడిమాంబ హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - భోగాపురం
మండలంలోని పోలిపల్లి గ్రామ దేవత పైడితల్లి అమ్మ 142వ జాతర మహోత్సవం సందర్భంగా భక్తులు ఇచ్చిన ముడుపులు, కానుకలను బుధవారం ఈవో ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో లెక్కించారు. హుండీ ద్వారా రూ. 4.32లక్షలు, టికెట్స్ ద్వారా రూ.1లక్షా 900, మూడు గ్రాముల బంగారం, 101 గ్రాముల వెండి కానుకలుగా వచ్చినట్లు ఇఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్రోతు వెంకటరమణ, ఆలయ కమిటీ చైర్మన్ పైడిరాజు, మాజీ ఉపసర్పంచ్ పతివాడ రామకృష్ణ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

అక్రమ ఇళ్ల కట్టడాల పై చర్యలు తీసుకోవాలి

బొబ్బిలి: పట్టణంలోని అమ్మి గారి కోనేరు గట్టు, ఇందిరమ్మ కాలనీ, గెస్ట్ హౌస్ కాలనీ, కోటి చెరువు, పక్షుల బంధ, బైరి సాగరం, కిచిడి బంద వద్ద ప్రభుత్వ చెరువులను, స్థలాలను కబ్జా చేసి అక్రమంగా ఇల్లు కడుతున్న వారిపై చర్యల తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. అధికార పార్టీ అండతో చాలా మంది ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారని అటవంటి వాటిని గుర్తించి వెంటనే

అక్రమంగా విద్యుత్తు వినియోగిస్తే చర్యలు

ప్రజాశక్తి - వంగర
విద్యుత్‌ను అక్రమంగా వినియోగిస్తే చర్యలు తప్పవని ఎలక్ట్రికల్ ఎఇ వినయ్ కుమార్ అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలో పలు గ్రామాలలో పొలాలల్లో ఉన్న పంటలను అడవి పందులు, పశువులు ధ్వంసం చేస్తున్నాయని ఉద్దేశంతో పలువురు తమ పొలం చుట్టూ తీగలతో కంచెలు ఏర్పాటు చేస్తున్నారని ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. అలా చేయడం వల్ల మూగ జీవాలు బలి అవ్వటమే కాక మనుషులకు కూడా అత్యంత ప్రమాదకరమైనదని స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి అక్రమంగా విద్యుత్తును వినియోగించి కంచెలు ఏర్పాటు చేసినట్లు పట్టుపడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీటిపై ఇప్పటికే తమకు ఫిర్యాదులందాయని భవిష్యత్తులో ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని చెప్పారు.

పది చోరీల్లో నిందితుడి అరెస్టు

ప్రజాశక్తి- విజయనగరం
పట్టణంలో రోబరీకి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేశామని ఒకటవ పట్టణ సిఐ బి. వెంకటరావు తెలిపారు. ఈ మేరకు పోలీసు స్టేషన్‌లో బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో దొంగ వివరాలను వెల్లడించారు. విశాఖపట్నం పెదవాల్తేరుకు చెందిన నిందితుడు కర్రి శివరామకృష్ణ (38) ఓఎల్ఎక్స్‌లో వచ్చిన ప్రకటనలను చూసి, వాటిని కొనుగోలు చేసేందుకుగాను వారి వద్దకు వెళ్ళి, వారికి మాయమాటలు చెప్పి, ఆయా వస్తువులను బలవంతంగా వారి వద్ద నుండి తీసుకొని వెళ్లిపోయేవాడు. ఈ తరహాలో సదరు వ్యక్తి హైదరాబాద్ సిటీ కమీషనరేట్ పరిధిలో 18 నేరాలకు పాల్పడ్డాడు. గుర్ల మండలం గరికివలసకు చెందిన ఫిర్యాది కోరాడ సత్యం తన వద్దగల లేప్‌టాప్‌ను అమ్మేందుకుగాను ఓఎల్ఎక్స్‌లో ప్రకటన ఇచ్చాడు. దాన్ని కొనుగోలు చేసేందుకుగాను మార్చి 4న నిందితుడు ఎపి 31 బిక్యూ 3753 మోటారు సైకిలుపై విజయనగరం ఆర్అండ్‌బి ప్రాంతానికి చేరుకొని, ఫిర్యాధిని కలవాల్సిందిగా కోరాడు. ఫిర్యాది తన లేప్‌టాప్‌ను తీసుకొని ఆర్అండ్‌బి ప్రాంతానికి తీసుకొని వచ్చాడు. నిందితుడు లేప్‌టాప్‌ను పరిశీలించి, ఫిర్యాదిని మభ్యపెట్టి, తీసుకొని వెళ్ళిపోయేందుకు ప్రయత్నించగా, ఫిర్యాది అడ్డుకొనేందుకు ప్రయత్నించినాడు. దీంతో నిందితుడు ఫిర్యాది కోరాడ సత్యం (21)పై దౌర్జన్యం చేసి, కత్తితో బెదిరించి, చాతీపై గుద్ది, లేప్‌టాప్‌ను బలవంతంగా తీసుకొని పరారయ్యాడు. ఈ సంఘటనపై సత్యం 1వ పట్టణ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని, విచారణ చేయగా ఇదే తరహాలో విశాఖపట్నం సిటీలో 4, పార్వతీపురం పట్టణంలో ఒకటి, విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషను పరిధిలో 5 నేరాలకు పాల్పడినట్లుగా గుర్తించారు. నిందితుడి వద్ద ఆయా కేసుల్లో 2 లేప్‌టాప్‌లు, రెండు ఫోన్లు, ఆరు మోటారు సైకిళ్ళును రికవరీ చేసామని సిఐ తెలిపారు. ఈ కేసును తక్కువ సమయంలో ఛేదించిన ఎస్ఐలు వి. అశోక్ కుమార్, భాస్కరరావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బందిని సిఐ వెంకటరావు అభినందించార. ఈ సమావేంలో స్థానిక పోలీసుల పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

పలు చోట్ల మహిళలకు సత్కారం

ప్రజాశక్తి - కొత్తవలస
మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కొత్తవలస ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎస్. సూర్య కిరణ్ శ్రీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి అధ్యక్షతన బుధవారం మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో స్వావలంబన సాధించేలా కృషి జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస ఎస్ఐ బి. దేవి, కొత్తవలస బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డి శ్రీనివాస్, ఎం. గిరిబాబు, కె.హెచ్.రాజారావు, పి.ఉమాదేవి, జిపి. లత, జి. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలానికి చెందిన వర్తక సంఘ నాయకులు మాజీ ఎమ్మెల్యే లలిత కుమారికి, జెడ్‌పిటిసి నెక్కల శ్రీదేవిలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వర్తకం సంగం జిల్లా వైస్ ప్రెసిడెంట్ మూరుకూరి తాత, కొత్తవలస ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ విన్నకోట సర్వేశ్వరరావు, మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విన్నకోట సతీష్, వార్డు మెంబర్లు పూసల రఘు, కారుమూరి కృష్ణ, మామిడి త్రినాద్, మామిడి రమేష్, కోల్లా వెంకట్రావు, రామకోటి, పూసర్ల పరమాత్మ పాల్గొన్నారు.

శృంగవరపుకోట: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు నారాయణ పాఠశాలలో ప్రిన్సిపల్ సిహెచ్ శేషు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఇన్‌చార్జ్ రవికుమార్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్స్ ఎయన్ఆర్ లక్ష్మీ, రోజా తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఆర్‌టిసి కాంప్లెక్స్ నుండి భారీ ఎత్తున మహిళలు ర్యాలీగా వెళ్లి సిపిఐ పార్టీ ఆఫీస్ వద్ద మహిళా సమాఖ్య జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా గౌరవ అధ్యక్షురాలు మద్దిమణిక్యం, ఆదిమూలం పార్వతి, వేమలి లక్ష్మి, ఎస్ విజయ, ఏ ఉమా, పి సత్య, ఎస్‌కెబి చాంద్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు, అధ్యాపకులు వాసుదేవరావు, వలీఖాన్, ఈరన్న, భాస్కర్‌రావు, శ్రీనివాస రావు పాల్గొని మహిళా అధ్యాపకులను, సిబ్బందిని సన్మానించారు.

పూసపాటిరేగ : మండలంలోని జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జనసేన వీరమహిళలు బూర్లె భాగ్యలక్ష్మి, బాసి దుర్గలను మండల కార్యవర్గం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జలపారి అప్పడుదొర, బూర్లె విజయశంకర్, బాసి పైడిరాజు, పసుపులేటి మహేష్, బలభద్రుని జానకిరామ్, రమేష్, మాదేటి ఈశ్వర్రావు, అల్లాడ జగదీష్, జలపారి నాగరాజు, దేశెట్టి వంశీ తదితరులు పాల్గొన్నారు.


రేగిడి: మహిళా పోలీసులను సత్కరిస్తున్న ఎస్ఐ శ్రీనివాసరావు


డెంకాడ: లెండి కళాశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

వేపాడ: మహిళలు లేనిదే మనుగడ లేదని టిడిపి నియోజకవర్గం నాయకులు గొంప కృష్ణ అన్నారు. అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా ఆయన కెఎకెజీపాలెం నుంచి బుధవారం శుభాకాంక్షలు తెలిపారు.

జాకేరులో సన్మానం
మండలం జాకేరులో సచివాలయంలో ఆ గ్రామానికి చెందిన మహిళలను సర్పంచ్ బుద్ధ చిన్నమ్మలు, గ్రామ పెద్ద అప్పలనాయుడు సత్కరించారు.

రేపు ర్యాలీ: మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకుని గురువారం ర్యాలీ, సభ నిర్వహించనున్నామని ఎంపిడిఒ పట్నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో గల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మండలంలో ఉదయం 8గంటలకు నిర్వహించే ర్యాలీకి తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు. ఎపిఎం, అంగన్‌వాడీ పిఒలు వారి పరిధిలో ఉన్న ఉపాధి కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్‌వాడీ కార్యకర్తలను ఈ ర్యాలీకి తీసుకురావాలన్నారు.

మహిళా పోలీసులకు ఘన సన్మానం
రేగిడి: మండలంలోని ఉంగరాడ మెట్ట వద్ద ఉన్న పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న నలుగురు మహిళా పోలీసులకు బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎస్ఐ శ్రీనివాసరావు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎస్ఐతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

లెండిలో మహిళా దినోత్సవ ఉత్సవాలు
డెంకాడ: జొన్నాడ వద్ద గల లెండి ఇంజనీరింగ్ కళాశాలలో మహిళలు సామాజిక, వాణిజ్య, సంస్కృతి, రాజకీయ పురోగతిని ప్రతిబింబించే విధంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థ ఫెమినా వింగ్ ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులు వేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె. శివ రామకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్. వి.వి.రామారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. హరి బాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయనగరంటౌన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయనగరం యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోట జంక్షన్ వద్దగల విజయ బ్లడ్ బ్యాంక్ లో వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న మహిళలకు ఘనంగా సన్మానం చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఆవనాపు భావన డిసిఎంఎస్ చైర్ పర్సన్ మాట్లాడుతూ మహిళలు ఎన్నో ఉన్నత పదవులు సాధిస్తున్నారని, ఆడది అబల కాదు సబల అని నిరూపిస్తూ, ఒంటరిగా విదేశాలకు కూడా వెళ్లి ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. భవిష్యత్‌లో అన్నిరంగాల్లో మరింత ముందుకు దూసుకెళ్లాలని పిలుపునిచ్చారు, డాక్టర్ నవ్య మాట్లాడుతూ క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు. షేక్ ఇల్తమాష్, సభ్యులు అశోక్, సాయి, రాయల్ క్యాబ్స్ శరత్, రాము,విజయ్, వంశీ మహేష్, భాను, విజయ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ శివ పాల్గొన్నారు.

మహిళలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం: స్థానిక పిఎస్ఆర్ కాంప్లెక్స్ నందు ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథులుగా డాక్టర్ నవీన మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సేవ చేస్తున్న మహిళలకు గ్రామీణ ప్రాంతంలో ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న మహిళా గ్రామీణ వైద్యులకు నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషీ, సలహాదారులు మమ్ముల తిరుపతి, జిల్లా అధ్యక్షులు గెద్ద చిరంజీవి, ఉపాధ్యక్షులు రామ్మూర్తి రాజు కోశాధికారి ఉమా శంకర్ పాల్గొన్నారు

మహిళా దినోత్సవం సందర్భంగా రక్త దానశిభిరం
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మదర్ తెరిసా సేవా సంఘం, బ్లడ్ డోనర్స్ క్లబ్ , మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ ఆధ్వర్యాన మహిళా దినోత్సవ వేడుకలు అయ్యన్నపేటలోని మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ లో జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోల్డ్ డోనర్ పిన్నింటి కళావతి హాజరై మాట్లాడారు. మదర్ తెరిసా సేవా సంఘం అధ్యక్షులు త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులతో పాటు, మదర్ తెరిసా సేవా సంఘం ప్రధాన కార్యదర్శి త్యాడ వసంత లక్ష్మిని సన్మానించారు.

విజయనగరం కోట : మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం బ్యాంక్ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ ఆధ్వర్యాన మహిళా ఉద్యోగులందర్నీ సన్మానించారు. స్థానిక యూనియన్ బ్యాంక్ ఎల్‌టిబి శాఖలో ఉమెన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళా ఉద్యోగుల ప్రాధాన్యత తెలుపుతూ, సమాజంలో మహిళల విలువలను గుర్తుచేశారు. సీనియర్ మహిళా ఉద్యోగులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలోనూ రాణిస్తున్నారని అన్నారు. బ్యాంక్ యూనియన్‌లో కూడా మరింత ముందుకు రావాలని అన్నారు. కె.మురళి శ్రీనివాస్ మహిళా ఉద్యోగుల చేతుల మీదుగా బిటెక్ విద్యార్థికి ఆర్థిక సహాయం చేసారు. బ్యాంక్ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ తరపున బివిప్రసాద్, వి.శ్రావణ్ కుమార్, జి.భానుజీ రావు, నాగభూషణరావు, వై.మిన్నారావు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మహిళలు స్వావలంబన సాధించేలా జనసేన కృషి చేస్తుందని జనసేన నాయకులు గురాన అయ్యలు అన్నారు. స్థానిక జిఎస్ఆర్ హోటల్ లో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు..ఈ సందర్భంగా న్యాయవాది స్వర్ణ, వైద్యురాలు కాంచన, ఉపాధ్యాయురాలు పెనుమత్స జయ తదితరులను సత్కరించారు.

.ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ మహిళ అంటే చిన్న చూపు తగదని, సమాజ నిర్మాణం లో మహిళలదే కీలక పాత్ర అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు త్యాడ రామకృష్ణ (బాలు) తదితరులు పాల్గొన్నారు.


శృంగవరపుకోట: వేడుకల్లో పాల్గొన్న మహిళా ఉద్యోగులు

మహిళా పోలీసులకు సన్మానం : రూరల్ సర్కిల్ పరిధిలో ఉన్న మహిళ పోలీసు సిబ్బందిని సిఐ టివి తిరుపతిరావు, ఎస్ఐ గణేష్, గంట్యాడ ఎస్ఐ కిరణ్ కుమార్ నాయుడు ఘనంగా సన్మానించారు. సిఐ టివి తిరుపతిరావు మాట్లాడుతూ – స్త్రీ ఆర్థికంగా సామాజికంగా చైతన్యం చెందాలని, సమస్యల పట్ల ధైర్యంగా మెలగాలని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.

బొబ్బిలి : పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. గ్రీన్ బెల్ట్ సొసైటీ ఆధ్వర్యంలో జడ్జీలు ఎం.సరోజనమ్మ, సౌమ్యను ఎస్వీ రమణమూర్తి, కె. కృష్ణదాసు, సభ్యులు సన్మానం చేశారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పోస్టాఫీసు వద్ద మానవహారం చేశారు. వైసీపీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎస్ఇబి కార్యాలయంలో సిఐ జైభీమ్ మహిళా పోలీసులను సత్కరించారు.